మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి



# శుద్ధమైన తాగునీరు ప్రతి ఒక్కరికీ చేరేలా తగిన చర్యలు తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్

**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లాలో నీటి నాణ్యతను నిరంతరం పరీక్షించి, శుద్ధమైన తాగునీరు ప్రతి ఒక్కరికీ చేరేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ ఎస్ -27 లో జిల్లా గ్రామీణ నీటి విశ్లేషణ మరియు ప్రయోగశాలను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ ప్రయోగశాలలో ఇన్‌స్ట్రుమెంటేషన్ ల్యాబ్, మైక్రోబయాలజీ ల్యాబ్, కెమికల్ అనాలిసిస్ ల్యాబ్,టైట్రేషన్ ప్రాసెస్ తదితర విభాగాలను పరిశీలించారు. నీటి నాణ్యతను శాస్త్రీయంగా విశ్లేషించే విధానం,నీటిలో హానికరమైన సూక్ష్మజీవులు, రసాయనాల స్థాయిని గుర్తించేందుకు



అందుబాటులో ఉన్న పరికరాల వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు శుద్ధమైన తాగునీరు నిరంతరం అందించేందుకు,నీటి నాణ్యతను ఖచ్చితంగా పర్యవేక్షించే లక్ష్యంతో జేజేఎం మార్గదర్శకాలు అనుసరిస్తూ, ఎన్ ఏ బి ఎల్ అక్రిడిటేషన్‌కు అనుగుణమైన ప్రమాణాలతో జిల్లా స్థాయి నీటి నాణ్యత ప్రయోగశాలను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ల్యాబ్ ద్వారా తాగునీటి నమూనాలను శాస్త్రీయంగా విశ్లేషించి,అందులోని రసాయనాలు మరియు సూక్ష్మజీవుల కాలుష్య స్థాయిలను ఖచ్చితంగా గుర్తించవచ్చని తెలిపారు.గ్రామ స్థాయిలో బోరు బావులు, ఓపెన్ బోర్లు, చేతి పంపులు, పబ్లిక్ వాటర్ సప్లై ( పిడబ్ల్యూఎస్ ),మిషన్ భగీరథ పథకం ద్వారా సరఫరా అవుతున్న తాగునీటి నాణ్యతను నిరంతరం పరీక్షించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి గ్రామంలో నీటి నాణ్యతను క్రమం తప్పకుండా పరీక్షించి, అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. శుద్ధమైన తాగునీరు ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయాలని తెలిపారు. అంతకుముందు ఐడీఓసీ సముదాయంలో ప్రజలు, కార్యాలయ సిబ్బందికోసం త్రాగునీటి సౌకర్యాన్ని ప్రారంభించారు. కార్యాలయాన్ని సందర్శించే ప్రజలు, ముఖ్యంగా ప్రజావాణి వంటి కార్యక్రమాలకు హాజరయ్యే ప్రజలు వేసవి తాపానికి ఇబ్బంది పడకుండా, స్వచ్ఛమైన త్రాగునీటి సౌకర్యం అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, ఆర్డీవో శ్రీనివాస రావు, డిపిఓ నాగేంద్రం, మిషన్ భగీరథ ఈ. ఈ ఇంట్రా శ్రీధర్ రెడ్డి, సిబ్బంది, పాల్గొన్నరు.




# ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అరుదైన శాస్త్ర చికిత్సలు

## - సూపరిండెంట్ డాక్టర్ సంపత్ కుమార్

**పాలమూరు మేజర్ న్యూస్ :** ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అరుదైన శాస్త్ర చికిత్సలు అందిస్తున్నామని మహబూబ్ నగర్ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డా. సంపత్ కుమార్ తెలిపారు. సోమవారం ఆయన ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోటకదిర గ్రామానికి చెందిన 45 సంవత్సరాల వయసు గల లక్ష్మమ్మ



కడుపునొప్పితో ఫిబ్రవరి 25న ఆసుపత్రికి వచ్చారని, పరీక్షలు నిర్వహించగా జనరల్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ సునీల్ కడుపులో కంతి ఉందని గుర్తించారని తెలిపారు. ఈ నెల 12న ఆమెకు అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించి సుమారు 3 కిలో ల కంతి ని తొలగించామ న్నారు. కరీంనగర్ జిల్లా కు చెందిన 42 సంవత్సరాల యేసయ్య చెవి నొప్పితో ఆసుపత్రి కి రాగానే ఈ ఎన్ టి వి భాగం వైద్యులు పరీక్షలు నిర్వహించగా బ్రెయిన్ వరకు ఇన్ఫెక్షన్ ఉన్నప్పటికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా శాస్త్ర చికిత్స నిర్వహించామన్నారు. జనరల్ ఆస్పత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని ప్రజలంతా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో జనరల్ సర్జరీ శస్త్ర చికిత్స నిర్వహించిన వైద్య బృందం అనస్థీషియా వైద్యులు మాధవి, అసోసియేట్ ప్రొఫెసర్ డా. గాయత్రి, రహీమ్, జగన్, వంశి, సాయి చరణ్, విజేత, అసోసియేట్ ప్రొఫెసర్ శ్రీకాంత్,వైష్ణవి,రమేష్ పాల్గొన్నారు.

### అనుమతిలేని అనధికార లె అవుట్లలో ప్లాట్లు కొన్న వారు

# రేగులరేజ్ చేయించుకోవాలి

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** అనుమతి లేని, అనధికార లే అవుట్లలో ప్లాట్లు కొన్నవారు ఎల్ఆర్ఎస్ ద్వారా రెగ్యులరైజ్ చేయించుకోకపోతే ఇబ్బందులు తప్పవని జిల్లా కలెక్టర్



ఆదర్శ్ సురభి సూచించారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో ఎల్ఆర్ఎస్ పేమెంట్ల అంశంపై జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య తో కలిసి కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అని మున్సిపాలిటీల పరిధిలో అనుమతి లేని, అనధికార లే అవుట్లపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లకు ఆదేశించారు. అటువంటి లేఔట్లలో ప్లాట్లు కొన్నవారు ఎల్ఆర్ఎస్ ద్వారా రెగ్యులరైజ్ చేయించుకోవాలని, లేకపోతే ఇబ్బందులు తప్పవని చెప్పారు. అనధికారిక ప్లాట్లను రెగ్యులరైజ్ చేయించుకోకపోతే భవిష్యత్తులో వాటిని అమ్ముకోవడానికి కూడా అవకాశం ఉండదని అన్నారు. కాబట్టి అనుమతి లేని ప్లాట్లను తక్షణమే ఎల్ఆర్ఎస్ ద్వారా రెగ్యులరైజ్ చేయించుకోవాలని సూచించారు. ఇప్పటికే రూ.1000 కట్టి ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ వార్డు ఆఫీసర్ల ద్వారా ఫోన్ కాల్స్ చేసి తెలియజేయాలని, నోటీసులు కూడా పంపించాలని మున్సిపల్ కమిషనర్లకు ఆదేశించారు. ఈ విషయంలో ఏ మాత్రం అలసత్వం వహించకుండా, నోటీసుల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఫోన్ కాల్స్ చేసినప్పుడు ఎల్ఆర్ఎస్ ప్రయోజనాల గురించి వారికి వివరించాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా, ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్లను సైతం వేగవంతం చేయాలని, బకాయి దారులకు నోటీసులు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. నెలాఖరులోపు నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, మున్సిపల్ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యలు ముమ్మరం

## - 24వ రోజు కొనసాగుతున్న సహాయక చర్యలు ఇంకా లభించని ఆచూకీ
## - నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** సోమవారం ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కార్యాలయం వద్ద నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, సహాయక బృందాల ఉన్నతాధికారులతో సహాయక చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద ఘటనలో చిక్కుకున్న వారిని గుర్తించేందుకు సహాయక బృందాలు నిర్విరామంగా సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు ప్రమాదంలో చిక్కుకున్నవారు ఉన్న ప్రదేశంగా



%ఇ1,ఇ%2 ప్రదేశాలను గుర్తించి సహాయక చర్యలు కొనసాగిస్తూ ఆ ప్రాంతాల్లో సహాయక చర్యలను మరింత వేగవంతం చేశామన్నారు సహాయక చర్యల్లో అడ్డంకిగా మారుతున్న టన్నెల్ బోరింగ్ మెషిన్ యొక్క భాగాలను తొలగించే పనులు కొనసాగిస్తూ, ఎస్కావేటర్, రెట్టింపు సహాయక బృందాలతో మట్టిని తొలగించే పనులు వేగవంతం చేసినట్లు వివరించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ, ర్యాట్ హెూల్ మైనర్స్ బృందాలు %ఇ1, ఇ%2 ప్రదేశాల్లో సహాయక చర్యలను వేగవంతం చేసినట్లు తెలియజేశారు ప్రమాద ప్రదేశంలో నీటిని తొలగించేందుకు డి-వాటరింగ్ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని, సహాయక చర్యల్లో పాల్గొంటున్న బృందాలకు అవసరమైన అన్ని రకాల సామగ్రిని అందిస్తున్నట్లు, ప్రమాద ప్రదేశంలో సహాయక చర్యల్లో పాల్గొనే సిబ్బంది భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయడంతోపాటు, సహాయక బృందాలకు అధికారులు తగిన సూచనలు అందిస్తున్నట్లు తెలిపారు. %ఇ1, ఇ%2 ప్రదేశాలను పరిశీలించేందుకు కడవర్ డాగ్ స్క్వాడ్స్ సోమవారం టన్నెల్లోకి వెళ్లినట్లు తెలిపారు ఈ సమీక్ష సమావేశంలో ఆర్మీ,సింగరేణి మైన్స్ రెస్క్యూ టీమ్, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, ర్యాట్ హెూల్ మైనర్స్,కడావర్ డాగ్స్, హైడ్రా, దక్షిణ మధ్య రైల్వే, జిఎస్ఐ బృందాల అధికారులు పాల్గొన్నారు



## వడ్డేమాన్ రాజేంద్ర ను సన్మానించిన ప్రముఖులు



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** హైదరాబాద్ లోని లలిత కలభవన్ లో యాంకర్ వడ్డేమాన్ రాజేంద్ర ను సినిమా ల టైటిల్ ను (సినిమా పేరు ను) డిజన్ చేసే విష్ణువర్ధన్ రెడ్డి, పీవీఆర్ డబ్బింగ్ అకాడమి వ్యవస్థాపకులు పూసపాటి వినోద్, టి న్యూస్ వాయిస్ ఓవర్ ఆర్టిస్ట్ సునీల్ రెడ్డి, వరంగల్ ప్రభుత్వ డాక్టర్, డాక్టర్ కీర్తి సతీష్ సార్ లు ఘనంగా సన్మానం చేశారు.. తెలంగాణ బాషా సంస్కృతి మరియు పీవీఆర్ డబ్బింగ్ అకాడమి వారు నిర్వహించిన వర్క్ షాఫ్ ల రాజేంద్ర కూడా పాల్గొని డబ్బింగ్ శిక్షణ కు వచ్చిన విద్యార్థులకు తెలంగాణ యాస పై తరగతులను చెప్పారు..రాజేంద్ర యాస పై వచ్చిన విద్యార్థులు సంతోషం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు..

## సమస్యల పరిష్కారం కై గ్రామపంచాయతీ ముందు ధర్నా



**అమరచింత, మేజర్ న్యూస్:** నందిమల్ల గ్రామపంచాయతీ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం గ్రామపంచాయతీ ముందు మహిళలతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్.ఎన్. రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్. అజయ్ మాట్లాడుతూ జూరాల ప్రాజెక్టు నందిమల్ల గ్రామానికి చెంతనే ఉన్న మంచినీటి సౌకర్యం గ్రామ ప్రజలకు సక్రమంగా సరఫరా అవ్వడం లేదని విచారం వ్యక్తం చేశారు. గ్రామంలో మంచినీటి ఎద్దడిని వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, పింఛన్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. బిజెపి క్యాంపు నుంచి నందిమల్ల మీదుగా చంద్రఘడ్ స్టేజి వరకు వీటి రోడ్డును నిర్మించాలని డిమాండ్ చేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి డిమాండ్లతో కూడిన వినియోగపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కురుమూర్తి, ఆంజనేయులు, కురుమన్న, నారాయణ, ముకుంద, మైబు, మునెప్ప తదితరులు పాల్గొన్నారు.

## కిరణ్ కుమార్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి - ఎబివిపి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** పానగల్ మండలంలోని జడ్.పి.ఎచ్.యస్ ప్రభుత్వ పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయులు విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించిన ఘటనపై అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ ) తీవ్రంగా నిరసన వ్యక్తం చేస్తోంది. ఈ సంఘటన విద్యార్థుల భద్రతపై తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ ఘటనలో ఇద్దరు ఉపాధ్యాయులను సస్పెండ్ చేసినప్పటికీ, ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న కిరణ్ కుమార్‌పై ఇప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనేక అనుమానాలకు దారితీస్తోంది. బాధ్యతాయుతమైన అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది.ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ అర్జున్ సాతర్ల మాట్లాడుతూ, "అసభ్యంగా ప్రవర్తించిన ముగ్గురు ఉపాధ్యాయుల్లో ఇద్దరిపై మాత్రమే చర్యలు తీసుకోవడం అన్యాయం. ప్రధాన సూత్రధారి అయిన కిరణ్ కుమార్‌కు కేవలం శాసన నోటీసు (సోకాజ్ నోటీసు) ఇవ్వడం సరిపోదు. విద్యార్థుల భద్రతకు భంగం కలిగించిన అతడిని వెంటనే సస్పెండ్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు.అంతేగాక, విద్యార్థుల పక్షాన నిలబడాల్సిన కొందరు విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులే తప్పు అన్నట్లు అసత్య ప్రచారాలు చేయడం, ఈ ఘటనకు కుల, మత రాజకీయాలు కలిపి దారి మళ్లించే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్ఞానేశ్వర్, ఓం,వినయ్,రాకేష్,గణేష్,వంశి, శరత్,గణేష్, సాయి చరణ్,గణేష్,మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి
## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనప కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనప కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య ,ఆర్డీవో సుబ్రహ్మణ్యంలతో కలిసి ప్రజల నుంచి అదనపు కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 43 ఫిర్యాదులు వచ్చినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వర్గ పోరుతో నడిగడ్డ అభివృద్ధి నాశనం

**- ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ పెద్దల అసమర్థతతో కూరుకుపోతున్న నడిగడ్డ**

**- రిజర్వాయర్ల నుండి రైతులకు సాగునీరు ఇవ్వని దుస్థితిలో కాంగ్రెస్ పాలన**

**- ఎన్‌హెచ్‌పిఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్**



గద్వాల మేజర్ న్యూస్: గద్వాల నియోజకవర్గంలో అధికార కాంగ్రెస్ పార్టీలో నడిగడ్డ అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా వర్గపోరుతో నడిగడ్డ ప్రాంతాన్ని కాంగ్రెస్ పార్టీ స్థానిక శాసనసభ్యులు మరియు పార్టీ పెద్దలు నాశనం చేస్తున్న దృశ్యం కనువిప్పుగా మారిందని విలేకరుల సమావేశంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా గొంగళ్ళ రంజిత్ కుమార్ మాట్లాడుతూ. నడిగడ్డ ప్రాంతంలో ఉన్న గద్వాల నియోజకవర్గ సమస్యలను అధికార పార్టీ దృష్టికి తీసుకెళ్లకుండా అభివృద్ధిని గద్వాల శాసనసభ్యులు మరియు పార్టీ పెద్దలు నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. నడిగడ్డ రైతులు పంటలు వేసుకున్నా ఇప్పటివరకు సాగునీరు అందించకుండా రైతు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లకుండా సమస్యను పరిష్కరించకుండా ఇక్కడి కాంగ్రెస్ పార్టీ నాయకులు వర్గ పోరుతో కొనసాగుతున్నారని మండిపడ్డారు. గతంలో అప్పటి ప్రభుత్వంలో ఉన్న స్థానిక ఎమ్మెల్యే ర్యాలంపాడు రిజర్వాయర్ లీకేజీకి గురవుతున్నా అట్టి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లకుండా నిర్లక్ష్యం చేసి రైతుల ఉసురు పోసుకుంటున్నారని ఇప్పటికీ అదే లీకేజీతో సాగునీరు అందించ లేనటువంటి దుస్థితిలో కొనసాగుతున్నారని తెలిపారు. 99 ప్యాకేజీ మరియు 104 ప్యాకేజీ కాంట్రాక్టర్ గా ఎమ్మెల్యే ఉన్నారని మరి అట్టి పనులను ఎందుకు పూర్తి చేయడం లేదో జిల్లా ప్రజలు కూడా స్థానిక ఎమ్మెల్యే ని అడగాల్సిన అవసరం ఉందని అన్నారు. గద్వాల ఎమ్మెల్యే నిజంగా కాంగ్రెస్ పార్టీలో ఉన్నట్లయితే మీ ముఖ్యమంత్రి తో ఎందుకు ఈ నియోజకవర్గ సమస్యలను ప్రస్తావించడం లేదో తెలపాలని, లేదా ప్రతిపక్షంలో ఉన్నట్లయితే ప్రతిపక్ష ఎమ్మెల్యేగా అసెంబ్లీలో ఎందుకు ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదో సమాధానం చెప్పాలని అన్నారు. గతంలో అనేక మంది రైతులు వేల ఎకరాలను కోల్పోతే,నష్టాల ఊబిలో కూర్కుపోతున్న రైతన్నలకు మేలు చేయకుండా సమస్యలను పరిష్కరించకుండా, రైతులు ఆవేదనను పట్టించుకోకుండా కేవలం మీరు ఆధిపత్య ధోరణి ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. కాంట్రాక్టర్లు మీరే అయినప్పటికీ ఏ గ్రామానికి వెళ్లిన రోడ్లు లేని దుస్థితి నెలకొందని, నడిగడ్డలో విద్యా,వైద్యం, అభివృద్ధిపై పెడచెవిన పెడుతున్నారని, ప్రజల సమస్యలపై మీకు చిత్తశుద్ధి లేదని, నియోజకవర్గంలో అసమర్థత పాలనలో కొనసాగుతున్నారని, మీకు కేవలం అధికారం, డబ్బు, ఇసుక,మట్టి మాఫియాపై ఉన్న ధ్యాస ప్రజలపై లేదని తేల్చిచెప్పారు. గత ఐదు సంవత్సరాల నుండి ఇప్పటివరకు ర్యాలంపాడు రిజర్వాయర్ లీకేజీకి గురవుతున్నా సమస్యను పరిష్కారం చేయాల్సిన నాయకులు పట్టింపు లేకుండా నిర్లక్ష్యం చేస్తూ రైతులను మరియు జిల్లా ప్రజలను నిండా ముంచుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, గట్టు,మల్దకల్ మండల అధ్యక్షులు బలరాం నాయుడు, విష్ణు, మండల ఉపాధ్యక్షులు ప్రేమ్ రాజ్, మునెప్ప, నాయకులు ఉప్పరి కృష్ణ, మీసాల కిష్టన్న, గోపాల్, వెంకటేష్, ఎమునప్ప, భూపతి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితంలో పదోవ తరగతి తొలి మెట్టు : డీఈవో రమేష్ కుమార్



**చారకొండ: మేజర్ న్యూస్ :** విద్యార్థుల జీవితంలో 10వ తరగతి తొలి మెట్టని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో జీహెచ్ఎం భగవాన్ రెడ్డి అధ్యక్షతన పదవ తరగతి విద్యార్థులకు తొమ్మిదవ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా ఈడీవో రమేష్ కుమార్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు పరీక్షల సమయంలో సమయాన్ని వృధా చేయకుండా మంచిగా చదివి పరీక్షలో నిర్భయంగా రాయాలని అన్నారు.పదవ తరగతి విద్యార్థులు పరీక్షల సమయంలో ఏలాంటి భయందోళన చెందవద్దని పది పరీక్షలు ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకరావాలని డీఈవో రమేష్ కుమార్ అన్నారు. ఆదేవిధంగా విద్యార్థులకు హాల్ టికెట్లను అందజేశారు. అనంతరం మండల కేంద్రానికి చెంది లింగారం లక్ష్మయ్యగౌడ్ తన కుమారుడు వంశీకృష్ణ జ్ఞాపకార్థం పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. అదేవిధంగా మండంలోని జూపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలను డీఈవో రమేష్కుమార్ సందర్శించి పదవ తరగతి విద్యార్థుల విడ్కోలు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం ఎఫ్ఎల్ఎన్. ఎఎక్స్ఎల్ కంప్యూటర్ ల్యాబ్ ను సందర్శించారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులను కంప్యూటర్ నేర్చేకోవడం గురించి విద్యార్థుల అనుభవాలను అడిగా తెలుసుకొన్నారు. కార్యక్రమంలో ఎంఈవో ఝూన్సీరాణి, ఎస్ఎంసీ చైర్మన్ సత్యమ్మ, ఉపాధ్యాయులు కమలాకర్రావు, రాజేందర్ రెడ్డి, రాంభిక్షమయ్య, యాదగిరి, వెంకటరెడ్డి, ద్యాక్యనాయక్, బాలోజీ, అంజయ్య, మల్లికార్జున్, రామకృష్ణ, జైపాల్, గీతా, ఉమారాణి, లలిత, సుకన్య, వరలక్ష్మి, నారయణ, అమరేందర్రావు, విజేందర్ గుప్త, హరిలాల్, అల్లాజీ, రాఘవేందర్, ఏఎంవో షర్ఫుద్దీన్, ఎస్సీఈఆర్టీ సభ్యులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో ప్రమోషన్ పొందిన విద్యార్థులకు బెల్ట్స్ సర్టిఫికెట్స్ ప్రధానం

**- మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లయన్.హరి నారాయణ్ భట్టడ్**



**నారాయణపేట జిల్లా ప్రతి నిధి మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో నిన్న రాత్రి యస్ ఆర్ గార్డెన్లో మాస్టర్. అశోక్ తిమ్మప్ప మడివాలు అకాడమీ వారు నిర్వహించిన కార్యక్రమంలో 5 నెలలుగా కరాటేలో శిక్షణ పొందిన స్టూడెంట్స్ లు శివ శంకర్ బ్లూ బెల్ట్ నుండి బ్రౌన్ బెల్ట్.ప్రమోషన్.భవేష్ నాయుడు ఆరెంజ్ బెల్ట్ నుండి మెరూన్ బెల్ట్ ప్రమోషన్ అఖిల్ బ్లూ బెల్ట్ నుండి బ్రౌన్ 4 బెల్ట్ ప్రమోషన్.బృంద నాయుడు ఆరెంజ్ బెల్ట్ నుండి మెరూన్ బెల్ట్. %వీ% అమూల్య.ఆరెంజ్ బెల్ట్ నుండి మెరూన్ బెల్ట్.ప్రమోషన్.ముకుందా బ్లూ బెల్ట్ నుండి మెరూన్ బెల్ట్.%వీ%..స్రవంతి బ్రౌన్ 4 నుండి బ్రౌన్ 3 కి.ఆర్జున్ బ్లూ బెల్ట్ నుండి మెరూన్ బెల్ట్.భానుతేజ బ్రౌన్ 4 నుండి బ్రౌన్ 3 బెల్ట్.ప్రశస్త మెరూన్ బెల్ట్ నుండి బ్రౌన్ 4.కీర్తన బ్లూ బెల్ట్ నుండి మెరూన్ బెల్ట్.మరియు సర్టిఫికెట్స్ లను ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ హరి నారాయణ్ భట్టడ్ మాట్లాడుతూ కరాటే అంటే దేశంలోనే కాదు ప్రపంచంలోనే గుర్తింపు పొందిందని, నేటి ఆధునిక కాలంలో ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకుంటూనే చదువులో కూడా మంచిగా భవిష్యత్తులో మంచి ఉన్నతమైన పదవులు పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏటీఎం కరాటే అకాడమీ ఫౌండర్ మాస్టర్ అశోక్.. లయన్..రవి కుమార్ గౌడ్ గారు.లయన్ కొన రమేష్ గారు. షి టీమ్.పోలీస్ బాల్ రాజ్ గారు. పేరెంట్స్.రాకేష్. అశోక్..రఘుపతి.రెడ్డి. నారాయణ.జ్యోతి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు...

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ లకు న్యాయం చేయాలి-ఎన్ ప్రభాకర్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** బీసీ మేధావుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు.బీసీ మేధావుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్ ప్రభాకర్ మాట్లాడుతూ,సోమవారం తెలంగాణ అసెంబ్లీలో ఏదైతే బీసీల కోసమని 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,సహచర మంత్రులు మరియు వివిధ పార్టీల ప్రతిపక్ష నాయకులు అందరితో కూడిన బీసీల కుల గణన ప్రకారం 42 శాతం ఆర్థికంగా రాజకీయంగా విద్యాపరంగా ఏదైతే బిల్లు పెట్టారో వారికి స్వాగతిస్తూ కేంద్ర ప్రభుత్వం కూడా ఈ బిల్లును ఆమోదించాలనిఅన్నారు.అదేవిధంగా రాష్ట్ర పరిధిలో ఉన్న కార్పొరేషన్ చైర్మన్లు మరియు బీసీలకు 42 శాతం కన్నా ఇంకా ఎక్కువగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గతంలో ఎక్కువ శాతం మిగతా వారికి వెళ్లాయి కనుక ఇప్పుడు అన్ని రకాలుగా బీసీలను సహకరించాలని కోరారు.గ్రామ సర్పంచులు ,ఎంపీటీసీలు, జడ్పిటిసిలు లేక గ్రామస్థాయిలో ప్రజలకు ఎవరికి ఏమి చెప్పాలన్నా సర్పంచులు లేక ఎంపిటిసిలు లేక గ్రామ స్థాయిలో ఎక్కడ పనులు అక్కడే ఆగిపోయాయి అన్నారు.త్వరలో సర్పంచులు ,ఎంపిటిసి ,జడ్పిటిసిలు ఎన్నికలు సకాలంలో నిర్వహించాలని ప్రభుత్వానికి బీసీ మేధావుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్ ప్రభాకర్ తెలియజేశారు .ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు శేఖర్ ,సుమన్ ,రాజేష్ పాల్గొన్నారు.

## పరీక్షల్లో మంచి ఫలితాలు తీసుకురావాలి

### - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్ కుమార్



**కోయిలకొండ మేజర్ న్యూస్:** 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు బాగా చదువుకొని పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించినప్పుడే సమాజంలో గుర్తింపు ఉంటుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్ కుమార్ తెలిపారు. అంకిళ్ల గ్రామ పంచాయతీకి చెందిన పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు తన సొంత ఖర్చుతో ప్యాడు ,పెన్ను ,తొమ్మిది రకాల వస్తువులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు బాగా చదువుకుంటేనే భవిష్యత్తులో బంగారు భవిష్యత్తు ఉంటుందని సూచించారు. మండలంలో చాలామంది మహానుభావులు ఉన్నారు బీద విద్యార్థులను ఆదుకోవడానికి ముందుకు రావాలని ఆయన కోరారు. పరీక్షలు బాగా రాసి మండలంలో ఉన్న అంకిళ్ల గ్రామపంచాయతీకి జిల్లాలోనే మంచి గుర్తింపు తీసుకురావాలని ఆయన విద్యార్థులకు తెలియజేశారు.

## పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలని కలెక్టర్‌కు సిపిఎం వినతి



**పాలమూరు మేజర్ న్యూస్:** జిల్లాలో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ విజయేందిర బోయి కి వినతి పత్రం అందజేశారు. నీరు అందక పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోతున్న రైతులను ఆదుకోవాలని కోరారు.జిల్లాలోని హన్వాడ మండలం లోని వివిధ గ్రామాలలో వరి, టమాట, వంకాయ, పశు గ్రాసము పంటలు సాగు చేస్తున్న రైతుల పంటలు వందలాది ఎకరాలు నీరు అందక ఎండిపోయాయని విషయం సిపిఎం జిల్లా ప్రతినిధి బృందం నిన్న పరిశీలించి రైతులతో ప్రత్యక్షంగా చర్చించిందన్నారు. యారోన్ పల్లి, తిరుమలగిరి, మునిమోక్షం, అమ్మాపూర్, అంబటోని పల్లి, కొనగట్టు పల్లి గ్రామాల్లో బోరు బావులు ఎండిపోయి నీరు అందక,ఎకరాకు 20వేల నుండి 30 వేల రూపాయల వరకు నష్టపోయారని తెలిపారు. ఎండిపోయిన వరి పంటకు ఎకరాకు 25 వేలు, వాణిజ్య పంటకు ఎకరాకు 50వేల రూపాయలు నష్ట పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రాములు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లె గోపాల్, నాయకులు ఎ.లక్ష్మయ్య పాల్గొన్నారు.

## మహిళ స్వావలంబనకు ప్రభుత్వం కృషి చేస్తోంది



**కోస్గి మేజర్ న్యూస్:** మహిళ సాధికరతకు ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఏనుముల తిరుపతి రెడ్డి అన్నారు.సోమవారం కోస్గి పట్టణంలో ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో మహిళలు ఆత్మ గౌరవంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నారని,ఉచిత బస్ ప్రయాణం,ఉచిత కరెంటు,గృహాలక్ష్మి పథకం,కల్యాణ లక్ష్మీ లాంటి పథకాలు మహిళ ల అభివృద్ధికి దోహదం చేస్తాయని అన్నారు.మహిళలు స్వయం శక్తితో ముందుకు రావలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో కడా అధికారి వెంకట్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయ కుమార్,మండల పార్టీ అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి,అన్న కిష్టప్ప,పట్టణ అధ్యక్షుడు తుడుం శ్రీనివాస్, మున్సిపల్ అధ్యక్షుడు బెజ్జు రాములు,మాస్టర్ శ్రీనివాస్,బాలేష్,భానునాయక్,నాగులపల్లి నరేందర్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు,జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ప్రసన్న రెడ్డి తదితరులు ఉన్నారు.

## తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం పేరు పెట్టడం పట్ల హర్షం

**పాలమూరు మేజర్ న్యూస్ :** తెలుగు విశ్వవిద్యాలయానికి తెలంగాణ చారిత్రక పరిశోధకులు సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టడం పట్ల పాలమూరు సాహితి అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కవిగా, రచయితగా, సాహిత్య పరిశోధకులుగా, గోల్కొండ పత్రిక, గోల్కొండ కవుల సంచిక సంపాదకులుగా సురవరం తెలుగు భాషకు చేసిన సేవ నిరుపమానమని ఆయన కొనియాడారు. ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన సురవరం పేరును తెలుగు విశ్వవిద్యాలయానికి పెట్టడం సముచితమైన నిర్ణయమన్నారు

## విద్యతోనే సమాజంలో గుర్తింపు, విద్యార్థులకు పెన్నులు ప్యాడ్‌లు పంపిణీ

### - జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం లో వున్న ప్రభుత్వ పాఠశాలలోలి మౌలిక వసతుల కల్పనకు ఎమ్మెల్యే వంశీకృష్ణ పెద్ద ఎత్తున కృషి చేస్తున్నారని జిల్లా గ్రంథాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్ అన్నారు సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల బాలుర ప్రభుత్వ పాఠశాలలలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రశాంతత వాతావరణంలో పరీక్షలు రాయాలని,పదవ తరగతి విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్‌లు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ,డా అనురాధల సూచన సహకారంతో వంశీ యువ సేన ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలోని జిల్లా పరిషద్ బాలికలు ,బాలుర ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, మాజీ ఎంపీపీ రామనాథం, వంశి యువ సేన అధ్యక్షులు బిజ్జుల రవీందర్ , టీచర్ జనార్ధన్, కౌన్సిలర్ బాబా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బలరామ్, చందర్ , పాల్గొన్నారు.

## జనాభా దామాషా ప్రకారం బడ్జెట్లో నిధులు కేటాయించాలి

### - కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పులిజాల పరశురాములు.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఈనెల 19న ప్రవేశ పెట్టనున్న రాష్ట్ర బడ్జెట్లో దళితుల జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పులిజాల పరశురాములు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో జరిగిన డివిజన్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు, చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించిన విధంగా నిరుద్యోగులకు 12 లక్షలు రూపాయలతో అంబేద్కర్ అభయహస్తం ఇస్తామని ప్రకటించి ఇప్పటివరకు ఎలాంటి మార్గదర్శకాలు ఇవ్వలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, ఏటా దళితుల కోసం 7500 అంబేద్కర్ అభయా స్కీం, మూడు కార్పొరేషన్లు నియమిస్తామన్నమాట నిలబెట్టుకోలేదన్నారు, రాష్ట్రంలో కులదృహంకార హత్యలు పెరిగిపోతున్నాయని కులాంతర వివాహాలు చేసుకున్న వారికి రక్షణ చట్టం తీసుకురావాలన్నారు, దీనికి అనుకూలంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలని కెవిపిఎస్ డిమాండ్ చేస్తుందన్నారు, 1955 పౌర హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం కుల వివక్షత ఉన్న గ్రామాల ను గుర్తించి ప్రజల్లో చైతన్యము తీసుకొని వచ్చే విధంగా పౌర హక్కుల దినం నిర్వహించాలన్నారు, అర్హులైన పేద దళితులకు రాష్ట్ర ప్రభుత్వం ఆరు లక్షలు కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు కేటాయించి ఇళ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పులిజాల అశోక్, వంగూరు మండల కమిటీ ఉపాధ్యక్షులు సదగోడు వెంకటయ్య, నాయకులు శ్రావణ్ కుమార్, మల్లె పోగు రాజేష్, శివ తదితరులు ఉన్నారు.

## పరీక్ష సమయంలో ఒత్తిడిని అధిగమించాలి : ప్రముఖ సైకాలజిస్ట్ శ్యాం ప్రసాద్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** పరీక్ష సమయంలో విద్యార్థులు ఒత్తిడిని అధిగమించాలని ప్రముఖ సైకాలజిస్ట్ శ్యాం ప్రసాద్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సిద్ధార్థ మోడల్ స్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలలో ఒత్తిడిని అధిగమించడానికి ప్రతి సబ్జెక్టుకు సమయం కేటాయిస్తూ ప్రణాళిక బద్ధంగా చదవాలి ప్రతి సబ్జెక్టుకు ప్రణాళిక రూపొందించుకోవాలి సమయనిర్వహణ పరీక్ష సమయంలో చాలా అవసరం విరామం తీసుకుంటూ, పనులకు ప్రాధాన్యతతో చదవాలన్నారు. తగిన విశ్రాంతి తీసుకోవాలి దానికోసం యోగ ధ్యానం, లోతైన శ్వాస తీసుకోవాలి. ఆరోగ్యం కోసం మంచి పోషకాహార పదార్థాలు తీసుకోవాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి, ఎల్లప్పుడూ విద్యార్థులు సానుకూలంగా ఉండాలి తమ విజయాన్ని దృశ్యమానం చేసుకోవాలి. పరీక్షలు బాగా రాస్తున్నట్టు ఊహించుకోవాలి వ్యూహాలు అనుసరించడం ద్వారా పరీక్షల నుంచి ఒత్తిడి తగ్గించుకోవచ్చని ఆయన అన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ మామిళ్ళపల్లి యాదయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాస్ గౌడ్, అతిథులు రమేష్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాలలో తమ అనుభవాలను తోటి విద్యార్థులతో పంచుకున్నారు.

## మహిళల టెన్నికాట్ చాంపియన్షిప్‌లో ప్రశంస పత్రాలు అందుకున్న క్రీడాకారులు




**మక్తల్ మేజర్ న్యూస్** వరంగల్‌లో ఈనెల 15 నుండి 16 వరకు హనుమకొండ స్టేడియం గ్రౌండ్ లో జరిగిన రాష్ట్రస్థాయి మహిళల టెన్ని కైట్ ఛాంపియన్షిప్ పోటీలలో 20 జిల్లాల నుండి 84 మంది మహిళలు పాల్గొనగా, నారాయణపేట జిల్లా నుండి నలుగురు మహిళలు పాల్గొని, క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి రాష్ట్రస్థాయిలో ఎన్.శ్రీలత,పిఈటి ఉజ్జల్లి మూడోస్థానం, ఆర్.స్వప్న పిఈటి,గుర్లపల్లి నాలుగో స్థానం ,కే. గాయత్రి చిన్నపోర్ల ఐదవ స్థానం, డి.అఖిల మాగనూర్ ఆరో స్థానం పొంది, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిఎన్. వెంకటేష్ ,వరంగల్ జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్, రాష్ట్ర చైర్మన్ సద్గురు ద్వారా ప్రశంసా పత్రాలు అందుకున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.దీప సంతోషాన్ని వ్యక్తపరుస్తూ ,రాష్ట్ర టెన్ని కైట్ పోటీలలో ప్రశంసా పత్రాలు పొందిన మహిళలను అభినందించారు ..రాష్ట్ర స్థాయి టెనికాయిట్ పోటీలకు జిల్లా తరపున కోచుగా విశ్రాంత పీఈటి బి.గోపాలం మహిళలను స్వంత ఖర్చులతో రాష్ట్రస్థాయి పోటీలకు తీసుకెళ్లి వారికి మంచి క్రీడా మెలకువలను నేర్పించి గెలుపొందడానికి కృషి చేసిన బి.గోపాలమును హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఘనంగా సన్మానించి అభినందించారు. అదేవిధంగా జిల్లా టెన్నికాయిట్ చైర్మన్ సత్య ఆంజనేయులు, కార్యదర్శి బి .దీప బి.గోపాలమును అభినందించారు. రాష్ట్రస్థాయి టెన్నికేట్ పోటీలలో ప్రథమంగా వెళ్లి ప్రతిభ కనబరిచిన మహిళలను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిఎన్. వెంకటేష్ , కోశాధికారి రాజ్, కుమార్ ,చైర్మన్ సద్గుర, డి వై ఎస్ ఓ వెంకటేష్ శెట్టి, బి.గోపాలం ,ప్రధాన కార్యదర్శి బి .దీప ,చైర్మన్ సత్యాంజనేయులు అభినందించారు. ఈ పోటీలలో పీఈటీలు స్వప్న, శ్రీలత ,ఆర్ .స్వప్న పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ డాక్టర్ అద్దంకి దయాకర్‌ని సన్మానించిన మాలమహానాడు బృందం



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఎమ్మెల్సీగా ఎన్నికైన మాలమహానాడు జాతీయ అధ్యక్షులు, టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ అద్దంకి దయాకర్ ను జాతీయ మాల మహానాడు రాష్ట్ర కోఆర్డినేటర్ బ్యాగరి వెంకటస్వామి, జిల్లా నాయకులతో సోమవారం హైదరాబాదులో కలిసి శాలువాలు కప్పి పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బ్యాగరి వెంకటస్వామి మాట్లాడుతూ అద్దంకి దయాకర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ మాల మహానాడు సంఘాన్ని ఏర్పాటు చేసి రాష్ట్రంలోని మాలలందరిని ఏకతాటి పైకి తీసుకువచ్చి రాష్ట్ర సాధన కోసం ఎన్నో ఉద్యమాలు చేశారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో పదేళ్లపాటు కొనసాగుతు ఏ పదవి లేకున్నా నాటి బీ ఆర్ ఎస్ పార్టీ చేసే తప్పులను ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎత్తి చూపుతూ ప్రజల పక్షాన నిలిచారన్నారు. ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. అద్దంకి దయాకర్ ను మంత్రివర్గంలోకి తీసుకొని సముచితం గౌరవం ఇవ్వాలని కోరారు.కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గండీటి చిన్న,పత్తి మహేందర్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కావలి శరత్ చంద్ర పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వ ఉచిత వైద్య పరీక్షలు



**వనపర్తి రూరల్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పెద్దగూడెం గ్రామంలో కడుకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం నాడు క్షయ వ్యాధులకు ఆయాసం ఉబ్బసం సంబంధించిన వ్యాధులకు ఎక్రే టెస్ట్ నిర్వహించినట్లు కడుకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాకేశ్ రెడ్డి తెలిపారు. 73 మందికి పరీక్షలు నిర్వహించగా అందరికీ జీరో రిజల్ట్స్ వచ్చినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సిహెచ్ఓ చంద్రకళ వతమ్మ, సూపర్వైజర్స్ రజాక్ ముల్తాని, గీతా దేవి, హెల్త్ అసిస్టెంట్ అనురాధ, ఆశా కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సహకారంతో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**మదనాపురం మేజర్ న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి చొరవతో గ్రామాలకు అభివృద్ధి సాధ్యమవుతుందని మదనాపురం మండల కాంగ్రెస్ నాయకులు,అజ్జకోలు గ్రామ మాజీ వార్డ్ సభ్యులు తోకల రవి అన్నారు. సోమవారం నాడు మండలంలోని అజ్జకొలు గ్రామంలోని దళిత వాడ కాలనీలో సీసీ రోడ్డు పనులను చేపట్టారు. గత ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి రూపు చెందుతున్నాయని అన్నారు. ఎమ్మెల్యే జిఎంఆర్ చొరవతో గ్రామాల అభివృద్దే కాకుండా ప్రజల అభివృద్ధికి తోడ్పాటు జరుగుతుందన్నారు. అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ నాయకులు దేవేందర్, అజ్జకొలు గ్రామ కాంగ్రెస్ నాయకులు,యువజన నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మార్కెట్ అభివృద్ధికి కృషి చేద్దాం
### - ఏఎంసీ చైర్మన్ హరలింగం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి సహాయ సహకారాలతో నవాబుపేట్ మండల వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి సమిష్టిగా కృషి చెద్దామని ఏఎంసీ చైర్మన్ హరలింగం అన్నారు. మండల కేంద్రంలోని ఏఎంసీ కార్యాలయంలో చైర్మన్ హరలింగం అధ్యక్షతన సోమవారం పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ,రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మార్కెట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని. మండల వ్యవసాయ మార్కెట్ లో రైతులకు మౌలిక వసతుల కల్పనకు పాలక మండలి సహకారంతో కృషి చేస్తామని,కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, గ్రామీణ రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని,మార్కెట్ ప్రహరీ గోడ నిర్మాణం, మార్కెట్ షెడ్ల మరమ్మత్తులు, వంటిపలు అంశాలను పాలకమండలి సభ్యులతో చర్చించారు. వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్, పాలకవర్గ సభ్యులు నరేష్, పద్మమ్మ, నర్సింహులు, వెంకటేష్, శంకర్ నాయక్, ప్రభాకర్, లాలయ్య, పురుషోత్తం రెడ్డి, జమీరుద్దీన్, శివకుమార్, చంద్రకాంత్, రాఘవేందర్, మార్కెట్ కార్యదర్శి రమేష్ కుమార్, మార్కెట్ సూపర్వైజర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి : ఎస్పీ

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్** ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి 9 ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతు చట్ట ప్రకారం పరిశీలించ వలసిందిగా సి ఐ, ఎస్సై లకు సూచించారు.ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని లేదా సామరస్యంగా మాట్లాడుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు. బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యా దులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే చట్ట ప్రకారం పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఒకవేళ ఫిర్యాదులు పెండింగ్లో ఉంటే వాటికి సంబంధించిన సమాచారం ఫిర్యాదు దారు లకు ఫోన్ ద్వారా తెలియజే యాలని ఎస్పీ తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వ ర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నా లజీ పెరుగుతున్నందున సైబ ర్ నేరాలు కూడా పెరుగుతు న్నాయనీ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమ యంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచా రం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

## విద్యార్థులకు క్రమశిక్షణ, సంస్కారం అవసరం : జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**అమరచింత, మేజర్ న్యూస్:** విద్యార్థులకు క్రమశిక్షణ, సంస్కారం లాంటి మంచి పద్ధతులు కలిగి ఉన్నప్పుడే చదువులలో ఉత్తమ ఉత్తీర్ణత సాధిస్తారని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. సోమవారం అమరచింత మున్సిపాలిటీ లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రావుల గిరిధర్ ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశిస్తూ మాట్లాడారు. పదవ తరగతి విద్యార్థులందరూ పట్టుదలతో, ఇష్టంతో చదివి ఉత్తమ ఉత్తీర్ణతను సాధించాలని విద్యార్థులకు కోరారు. విద్యార్థుల భవిష్యత్తును గుర్తించుకొని సమాజంలో, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు ఆయన కోరారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచిగా చదువుకోవాలని ఆయన సూచించారు. గురువులను, తల్లిదండ్రులను విద్యార్థులందరూ గౌరవించాలని రావుల గిరిధర్ సూచించారు. ఏకలవ్యుడు, బలరామకృష్ణులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులందరూ భవిష్యత్తులో మంచి పౌరులుగా తీర్చిదిద్దుకోవాలని ఎస్పీ రావుల గిరిధర్ విద్యార్థులకు కోరారు. విద్యార్థులు మంచి విలువలతో కూడిన చదువులను చదివి ఉత్తమ ఉత్తీర్ణతను సాధించి పాఠశాలకు మంచి పేరు తేవాలని సీఐ శివకుమార్ విద్యార్థులకు కోరుతూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, ఉపాధ్యాయులు అనురాధ, అగ్రిప్ప, శ్రీనివాసులు, సునీత, వైడూర్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్వీర్యం చేసే యూజీసీ నూతన సంస్కరణలను వ్యతిరేకించండి
### - పిడిఎస్‌యు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పవన్ కుమార్



**వనపర్తి మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ యూజీసీ నూతన సంస్కరణల పేరుతో రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీలలో గవర్నర్ల ద్వారా నేరుగా విసీల నియామకాలను చేపట్టడం అంటే యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని హక్కులను కాలరాయడమేనని %ూణుాఖ% మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు కందుకూరి పవన్‌కుమార్ అన్నారు. సోమవారం %ూణుాఖ% వనపర్తి జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో యు జి సి నూతన సంస్కరణలకు వ్యతిరేకంగా తేదీ. మార్చి 26 పాలమూరు యూనివర్సిటీలో నిర్వహించే సదస్సుకుసంబంధించిన గోడపత్రికలను వనపర్తి ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో ఆయన ఆవిష్కరించడం జరిగింది. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 90 శాతం మంది పేద వెనుకబడిన ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల విద్యార్థులు ప్రభుత్వ యూనివర్సిటీల్లో చదువుకుంటున్నారని యుజిసి నూతన సంస్కరణలు ఉన్నత విద్యను వీరికి దూరం చేయనున్నాయని అన్నారు. ప్రభుత్వ యూనివర్సిటీలకు యూజీసీ అభివృద్ధి నిధులు ఫెలోషిప్‌లో వివిధ రీసెర్చ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించి విద్యార్థులకు తోడ్పాటు అందించేదని కానీ గత పదివేల బిజెపి పాలనలో ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు ఫెలోషిప్ల కోత పెట్టిందని యూనివర్సిటీలో అభివృద్ధికి బడ్జెట్ను కేటాయించకుండా పేద దళిత గిరిజన వర్గాల విద్యార్థులను యూనివర్సిటీ క్యాంపస్‌లోకి రాకుండా అడ్డుకుంటుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కార్యదర్శి సాయి కృష్ణ కమిటీ సభ్యులు రాకేష్, ప్రవీణ్ బీచ్‌పల్లి, రాఘవేంద్ర నరేష్ రెడ్డి రాఘవేందర్ రెడ్డి, ఆంజనేయులు,కార్తీక్ దాసరం నాయక్ తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు

## కొండ లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ యూనివర్సిటీ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు
### - కేజీ బియ్యం పండించేందుకు 5000 లీటర్ల నీరు - ప్రొఫెసర్ డాక్టర్ సతీష్ రెడ్డి



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం కొన్నూరు గ్రామంలో నీటి సంరక్షణ, వృక్ష సంరక్షణ ఆవశ్యకత గురించి వ్యవస్థాపకులు డాక్టర్ సతీష్ రెడ్డి కొన్నూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. కేజీ బియ్యం పండించేందుకు 5000 లీటర్ల నీరు వ్యవసాయ రంగానికి అత్యధికంగా నీటి వినియోగం జరుగుతుంది. దాదాపు 85% నీరు కేవలం వ్యవసాయ రంగానికి ఉపయోగిస్తున్నామని చెప్పారు.వృక్షాలను కాపాడుకుంటూనే వాటిని వృద్ధి చేయాలని వృక్షాలు అంతరిస్తే ప్రాణవాయువు భూమిపై ఉండదని వివరించారు. మొక్కలు ఎలా పెంచాలో వివిధ రకాల విత్తనాలు గురించి వివరించారు. మొక్కలకు ఎరువులు ఎలా వాడాలో, మొక్కలకు నీరు ఎలా అందించాలో, అవగాహన కల్పించారు. ఇందులో 1.డబల్ రింగ్ ఇంఫిల్టరో మీటర్ 2.ప్రేపరషన్ అఫ్ పోట్టింగ్ మిక్స్ 3.ప్రే ప్లాంటేషన్ 4.రీఛార్జ్ పిట్ డెమో చూపించారు. ఈ కార్యక్రమంలో "అగ్రి ప్రొవిజన్ ఆపరేషన్" మేనేజర్ విద్య శ్రీ "యూనివర్సల్ విష్" సంస్థ రాష్ట్రీయ ఆవిష్కార సప్తహ 2024 -25 వనపర్తి జిల్లాలోని మూడు పాఠశాలలు ఎంపిక చేయడం జరిగింది. రాష్ట్రీయ ఆవిష్కార సప్తహ కార్యక్రమానికి వనపర్తి జిల్లాలోని ప్రతి మండలం నుండి మూడు పాఠశాలలు ఎంపిక చేయడం జరిగింది.అధ్యక్షులు రవి కిరణ్, ప్రధానోపాధ్యాయులు నాగరాజు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాద బీమా చెక్కును అందజేసిన జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జాంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త జంపన్న కొద్ది రోజుల క్రితం రైలు ప్రమాదంలో మృతి చెందాడు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తగా సభ్యత్వం నమోదు చేసుకోగా, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు వారి స్వగృహానికి వెళ్లి,మృతుని భార్య పద్మమ్మకు 2లక్షల ప్రమాద భీమా చెక్కును అందజేశారు అంతక ముందు జంపన్న చిత్రపటానికి బాసు హనుమంత నాయుడు పూలమాల వేసి,నివాళులర్పించారు. హనుమంతు నాయుడు మాట్లాడుతూ పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు అండగా నిలవాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలన్నీ సంచలనాత్మకమేనన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పదేళ్లలో అన్ని రంగాల్లో అభివృద్ధితో పాటు రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దారన్నారు.పార్టీ బలోపేతానికి కృషిచేస్తూ, నమ్ముకొని ఉన్న ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మోనేష్,నూర్ పాషా, డి. శేఖర్ నాయుడు,శ్రీ రాములు,వెంకటేష్ నాయుడు,గంజీపేట రాజు, ఎస్.రాము నాయుడు, బాసు గోపాల్, రాజు నాయుడు, తిరుమలేష్, ముని మౌర్య ,అబ్రహం, రవీందర్, నక్క రవి,శివ, రాజు, నల్ల గట్ల రాముడు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## 4వ రోజు కొనసాగుతున్న మాదిగ విద్యార్థుల నిరవధిక దీక్షలు - ఎంఎస్ఎఫ్ కమలాకర్ మాదిగ



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణను అన్ని ఉద్యోగ నోటిఫికేషన్ లకు వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ పాలమూరు యూనివర్సిటీ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షులు మీసాల గణేష్ మాదిగ ఆద్వర్యంలో జరుగుతున్న రిలే నిరవధిక దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా కమలాకర్ మాదిగ మాట్లాడుతూ, అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఎస్సీ వర్గీకరణ బిల్లు చట్టంగా ఆమోదించాలని డిమాండ్ చేశారు. వెంటనే ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ కు వర్గీకరణ వర్తింపజేసేలా అమలు చేయాలని డిమాండ్ చేశారు. వివేక్ వెంక స్వామి నేతృత్వంలో మాల ప్రజాప్రతినిధులు మాల మహానాడు నాయకులు ముఖమంత్రిని కలిసి ఎస్సీ వర్గీకరణ అడ్డుకోవడానికి నేటికీ కుట్రలు చేస్తుండడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఇప్పటికే 70 ఏళ్లుగా ఎస్సీ ఉద్యోగాలన్నీ ఏకపక్షంగా దోచుకున్న మాలలు లేకుండా ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ జరగకుండా చేసి ఉద్యోగాలన్ని దోచుకుపోవాలని కుట్రలు చేస్తున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమల్లో లేకపోతే ఉద్యోగాల్లో మాదిగలకు తీవ్ర అన్యాయం జరుగుతుందనే విషయం రేవంత్ రెడ్డికి స్పష్టంగా తెలుసు అయినప్పటికీ మాదిగ అన్యాయం చేయాలని చూస్తే మాదిగలు ఊరుకోరని అన్నారు. ఎస్సీ వర్గీకరణ జరిగేంతవరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో.... మీసాల గణేష్ మాదిగ ఎంఎస్ ఎఫ్ పాలమూరు యూనివర్సిటీ అధ్యక్షులు, కొమ్మ వారి దేవరాజ్ మాదిగ మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి, మరియు యూనివర్సిటీ మాదిగ విద్యార్థులు ఆంజనేయులు మాదిగ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలను సందర్శించిన ఎంపీడీవో



**వంగూరు మేజర్‌న్యూస్:** మండలకేంద్రంతోపాటు ఉప్పలపహాడ్ వెంకటాపూర్ వెనమలపల్లి గ్రామాలలో నిర్వహిస్తున్న నర్సరీను సోమవారం ఎంపీడీవో బ్రహ్మాచారి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన నర్సరీల నిర్వహణ పట్ల గ్రామ కార్యదర్శులకు ఫీల్డ్ అసిస్టెంట్లు మేట్లకు సూచనలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లోని పదవ తరగతి విద్యార్థులు నిర్మించిన సోలార్ సిసి కెమెరా ప్లాంట్ ప్రారంభో త్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మురళి మోహన చార్య పాఠశాల ఉపాధ్యాయులు పంచాయతీ కార్యదర్శులు రమేష్ రాధిక కృపాంజలి పాల్గొన్నారు.

## నేటి మెగా ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేద్దాం



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** టీయుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటుచేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లాలోని జర్నలిస్టులందరు కుటుంబ సమేతంగా సద్వినియోగం చేసుకోవాలని టీయూడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్ట్ యూనియన్ నాయకులు, మెడికల్ క్యాంపు నిర్వాహకులు బొడ్డుపల్లి లక్ష్మణ్, ద్యారపోగు మన్యం,కుమార్, గంధం దినేష్, తైలం అరుణ్ రాజ్ లు సోమవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. మెడికవర్ హాస్పిటల్ హైదరాబాద్ వారి సౌజన్యంతో నిర్వహించ తలపెట్టిన ఉచితమేగా వైద్య శిబిరం చిట్యాల క్రాస్ రోడ్ లో గల దేశినేని శ్యామలమ్మ ఫంక్షన్ హాల్ నందు ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నామని పేర్కొన్నారు. ఈఉచిత వైద్య శిబిరంలో గుండెకు సంబంధించిన వైద్య పరీక్షలు, 2డి ఎకో, ఈసీజీ, షుగర్, బీపీ, ఎత్తు, బరువు వంటి అనేక వైద్య పరీక్షలు చేయడమే కాకుండా ఉచితంగా మందులు కూడా అందించడం జరుగుతుంది. ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి , జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ హాజరుకానున్నారని బొడ్డుపల్లి లక్ష్మణ్, ద్యారపోగు మన్యం, కుమార్, గంధం దినేష్, తైలం అరుణ్ రాజ్‌లు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## వస్తువు కొనుగోలుపట్ల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం అంతర్జాతీయ వినియోగదారుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ డాక్టర్ వి రాజేంద్రప్రసాద్ తన ఉపన్యాసంలో వినియోగదారుడు తన హక్కుల్ని తన బాధ్యతల్ని తెలుసుకొని సుఖమైన జీవితాన్ని పొందాలని అన్నారు.అందుకోసం ప్రతి వినియోగదారుడు మార్కెట్లోని వస్తు సేవలను కొనుగోలు చేసేటప్పుడు అతి జాగ్రత్తగా ఉండి మోసాలు ఆరోగ్యానికి హానికరమైన తూకంలో గాని ధరలో గాని తేడా లేకుండా వస్తువులను కొనుగోలు చేయాలని అన్నారు.సభను ఉద్దేశించి విద్యార్థినీలకు మరియు సభలో పాల్గొన్న వారికి తన సందేశం ఇచ్చారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బాల లింగయ్య ,జిల్లా వినియోగదారుల సమాచార మండలి కన్వీనర్ ప్రతి వినియోగదారుడు తన హక్కుల్ని బాధ్యతలు తెలుసుకొని తన జీవితానికి సుఖమైన సంతోషమైన గడపడానికి మంచి మన్నిక గల వస్తు సేవలను కొనుగోలు చేసి వినియోగదారుడు ప్రతిక్షణం జాగ్రత్తతో మసలుకోవాలని సూచించారు .ఈ కార్యక్రమంలో కళాశాల వాణిజ్య శాఖ అధిపతి ఎం మధుసూదన్ శర్మ ,ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీదేవి ,వాణిజ్య శాస్త్ర శాఖ సీనియర్ అధ్యాపకులు కిషోర్ ,వాసంతి,విశాల సిద్దయ్యలు పాల్గొన్నారు.

## రోగులను పరామర్శించిన ఎమ్మెల్యే



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్** హైదరాబాద్ లోని మెడికవర్ ఆసుపత్రిలో గుండె సంబంధిత చికిత్స పొందుతున్న చిన్నచింతకుంట మండల కేంద్రానికి చెందిన వెంకటేష్ తల్లి చాకలి శాంతమ్మ ను దేవర కద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి పరామర్శించి, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరడం జరిగింది అనంతరం అదే ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న పొన్నకల్ గ్రామానికి చెందిన పాండు ను పరామర్శించి, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఎమ్మెల్యే జియంఆర్ సూచించారు పరామర్శించిన వారిలో కాంగ్రెస్ నాయకులు గూడూరు శేఖర్ కురుమూర్తి సురేష్ చాకలి అశోక్ ఉన్నారు

## కన్నుల పండుగగా పంచమ సిద్దలింగేశ్వర స్వామి రథోత్సవం

### - ఉచితంగా 14 జంటలకు సామూహిక వివాహాలు





**మాగనూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నేరడగం గ్రామంలో పశ్చిమాద్రి సంస్థాన విరక్తమఠం జాతరలో భాగంగా సోమవారం ఉదయం 14 జంటలకు ఉచిత సామూహిక వివాహాలు పంచమ సిద్దలింగేశ్వర స్వామి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా పంచమసిద్ధ లింగేశ్వర స్వామి వారు మాట్లాడుతూ... పేద ప్రజలకు ఉచితంగా వివాహాలు చేయడం ఎన్నో జన్మల పుణ్యఫలమని రానున్న రోజుల్లో పేద ప్రజల కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని. అందరూ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనాలని పంచమా సిద్ధ లింగేశ్వర స్వామి వారు అన్నారు. సాయంత్రం అంగరంగ వైభవంగా రథోత్సవం పంచమా సిద్ధ లింగేశ్వర మహాస్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ రథోత్సవ కార్యక్రమాన్ని చూడడానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలే కాకుండా కర్ణాటక నుంచి నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం ముగిసిన అనంతరం తులాభారం దార్మిక ప్రవచనం జరిగాయి. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య, మాజీ ఎంపిటిసి ఎల్లారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెంకట్ రెడ్డి, మక్తల్ మాజీ జడ్పిటిసి లక్ష్మారెడ్డి, శివలింగ స్వాములు , శాంతి వీర గురు మురుగస్ రాజేంద్ర స్వాములు, కర్ణాటక తెలంగాణ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు వెంటనే చెలించాలి అని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

### - ఐఎఫ్‌టియు కార్మిక సంఘం నాయకులు



**గద్వాల మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు వెంటనే చెల్లించాలని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి జిల్లా కలెక్టర్కు వినతి పత్రం సమర్పించిన ఐఎఫ్టియు కార్మిక సంఘం నాయకులు. తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు. జులకల్ మధు, జిల్లా కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్. మాట్లాడుతూ గద్వాల్ జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికుల నాలుగు నెలల పెండింగ్ లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు, రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించిన ఫలితంగా డిసెంబర్ లో 139 కోట్లు విడుదల చేయగా కొన్ని నెలలకే సరిపోగా మళ్లీ యధావిధిగా రెండు మూడు నెలలుగా పెంటింగ్ లో మిగిలిపోయి, గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్లకు ఇచ్చేది 9500 రూపాయలు. అది కూడా నెల నెల ఇవ్వకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పాలు అవుతున్నారు. కాయ కష్టం చేసే కష్టజీవులైన గ్రామపంచాయతీ వర్కర్లకు పూట గడవని పరిస్థితిలో ఉన్నారు. ప్రభుత్వం డిసెంబర్ నుంచి నేరుగా వర్కర్స్ అకౌంట్లో జమ చేస్తామని చెప్పినా, మూడు నెలలు గడచిన రాష్ట్రవ్యాప్తంగా ఏ ఒక్కరికీ అకౌంట్లో కూడా నెల జీతాలు పడలేదు రోజు పనిచేసే శ్రవజీవులకు కడుపునిండా తిండి ఉండాలి కనీస అవసరాలు తీరాలంటే పైసలు అవసరం. పని చేస్తూ చేయించుకున్న ప్రభుత్వాం జీతాలు ఇవ్వకపోతే శ్రామిక వర్గం కష్టాలను తీర్చే వారే లేరని అర్థమవుతుంది ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న చెవిటి వాని ముందు శంఖం వుదిన చందంగా ఉందన్నారు కొన్ని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు చెక్కులు రాసిచ్చిన నెలలో తరబడి ఎస్ టి ఓ ఆఫీసులో రాకపోవడం ఈ కుబేర్ అకౌంట్లో వేసిన అది ఇప్పటికి ఓపెన్ కాదు.ఈ కుబేరుడు అకౌంట్లో ఉన్న చెక్కుల్ని వెంటనే ఓకే చేసి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం నెలల తరబడి జీతాలు లేని కార్మికుల బతుకులు ఎలా ఉంటాయో ఉన్నంత అధికారులకు రాష్ట్రాన్ని పాలిస్తున్న ప్రభుత్వాది నేతలకు అర్థం కాకపోవడం శోచనీయం ఒకపక్క కోట్లాది రూపాయలు అభివృద్ధి పనుల కోసం, పెట్టుబడిదారుల కోసం ఖర్చు చేస్తున్న ప్రభుత్వం కాయకష్టం చేసే చిన్న ఉద్యోగులపై కనికరం లేకపోవడం సిగ్గుచేటు అన్నారు జీతాలు ఇవ్వకపోతే జిల్లా వ్యాప్తంగా కార్మికుల కూడగట్టుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ఎంఎల్, న్యూ డెమోక్రసీ, పార్టీ జిల్లా నాయకులు, బీరెల్లి దానయ్య, ఆంజనేయులు గౌడ్, వెంకటేష్, గంజిపేట కోళ్ల అంజి, పచ్చర్ల తిమ్మప్ప, మల్లెం దొడ్డి రాముడు, కొండాపురం నరసింహులు, నాగర్ దొడ్డి తిమ్మన్న, బజరమ్మ, సుజాత, సువర్ణ రంగమ్మ, తాయమ్మ, సరోజమ్మ, సువర్ణమ్మ, యశోద, మాణిక్యమ్మ, మదిలేటి ,భాస్కర్, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాయిలను వేధిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు: షి టీమ్ పోలీసులు



**కోస్గి మేజర్ న్యూస్:** అమ్మాయిలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవని షీటీమ్ పోలీసులు హెచ్చరించారు. సోమవారం కోస్గి మండలంలోని బోగారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పలు సామాజిక అంశాలు అయినా ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, డ్రగ్స్, గంజాయి, ట్రాఫిక్ చట్టాలు, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, పోటీ పరీక్షల గురించి, లీడర్షిప్ లక్షణాలు తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్య లు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాలతో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు. పాఠశాలలో ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పాఠశాల, కళాశాలలో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వల్ల విద్యార్థులు భయంతో సూసైడ్ చేసుకునే అవకాశాలుంటాయి కాబట్టి అలాంటి వాటికి దూరంగా ఉండాలని కోరారు. అలాగే ఇంటి నుండి పాఠశాలకు వచ్చి పోయే సమయంలో కొత్త వ్యక్తులను నమ్మరాదని అపరిచిత వ్యక్తుల పట్ల దూరంగా, అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. స్కూల్లో, కాలనీలలో, బస్టాండ్ లో ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే పేట షీ టీం సెల్ నంబర్ 8712670398 కి సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని గంజాయి, డ్రగ్స్ కి బానిసలై తమ లక్ష్యాలను నెరవేర్చుకోక ఇతర చెడు వ్యసనాలకు అలవాటు పడటం జరుగుతుంది. కావున అలాంటి వాటికి దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ కనబరిచి తమ నైపుణ్యానాలను పెంపొందించుకొని ఉన్నతంగా ఎదగాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలంటే ప్రతిరోజు క్రీడలు ఆడాలని, క్రీడల వల్ల ఆరోగ్యంగా ఉండడంతో పాటు చురుకుదనం, లీడర్ షిప్ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు లీడర్షిప్ లక్షణాలు కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముసుగు ధరించిన అగంతకుడిని కఠినంగా శిక్షించాలి

### - బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి



**నర్వ మేజర్ న్యూస్:** బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు ఎంపీ డీకే అరుణమ్మ, హైదరాబాద్, జూబ్లీహిల్స్ లోని తన స్వంత ఇంట్లో ఆదివారం రాత్రి తెల్లవారుజామున జరిగిన ముసుగు ధరించిన ఆగంతకుడి ఘటనపై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో మహిళలకు భద్రత కరువైంది. ఒక మహిళా ఎంపీ ఇంట్లోనే రక్షణ లేకుంటే, సామాన్య మహిళల పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. డీకే అరుణమ్మ ఇంట్లో ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. వెంటనే ఎంపీ డీకే అరుణమ్మ కి పటిష్టమైన భద్రత కల్పించాలి అని తెలిపారు. తెలంగాణలో మహిళలకు భద్రత క్షీణించిందని చెప్పడానికి ఇది ఒక ఉదాహరణగా చెప్పవచ్చు తెలియజేశారు. బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు ఎంపీ డీకే అరుణమ్మ నివాసంలో ఓ అనుమానాస్పద వ్యక్తి చొరబడిన ఘటన ప్రజలలో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి కేవలం కూత వేటు దూరంలోనే ఈ ఘటన చోటుచేసుకోవడం రాష్ట్రంలో భద్రతా వైఫల్యాన్ని వెల్లడిస్తోంది అని అన్నారు. డీకే అరుణమ్మ ఇంట్లో జరిగిన ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. అరుణమ్మ ప్రయాణిస్తున్న వాహనానికి ముందు పోలీస్ ఎస్కార్ట్ వాహనం తప్పనిసరిగా ఉండాలని సంబంధిత పోలీస్ ఉన్నతాధికారులని పదే పదే కోరినా తూతూ మంత్రంగా వ్యవహరిస్తున్నారని ఈ సందర్భముగా మండిపడ్డారు. తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి మహబూబ్నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో డీకే అరుణమ్మ ప్రయాణిస్తున్న వాహనానికి ముందు పోలీస్ ఎస్కార్ట్ వాహనం తప్పనిసరిగా వుండేవిదంగా ఆయా సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీస్ ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి కోరారు.

**ఆశా వర్కర్లకు ఫిక్స్ డ్ వేతనం ఇవ్వాలి**
**– సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు.**

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఆశా వర్కర్లకు ఫిక్స్ డ్ వేతనం ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కల్వకుర్తి తహసిల్దార్ కార్యాలయం ముందు సిఐటియు అనుబంధం, ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు, అనంతరం తాహసిల్దార్ ఇబ్రహీం కు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని గత బి ఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి అనేకమార్లు విన్నవించుకోవడం జరిగిందన్నారు, సమస్యలు పరిష్కరించడానికి అధికారులు కానీ ప్రభుత్వంగానే చర్యలు తీసుకోవడం లేదని ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు, 2023 సెప్టెంబర్ లో 15 రోజులు ఆశ వర్కర్స్ రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేపట్టారని గుర్తు చేశారు, ఆ సమ్మెలో ఓ ఐఏఎస్ అధికారి విధి నిర్వహణలో చనిపోతే 50 లక్షల ఇన్సూరెన్స్, మట్టికరుసులకు 50,000 ఇస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు నెరవేరలేదన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరిస్తామని, 18 వేల ఫిక్స్డ్ వేత్తనం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి ఇప్పటివరకు నెరవేరలేదన్నారు, న్యాయమైన డిమాండ్లను నెరవేర్చకపోతే ఆశ వర్కర్లతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు రఫికసుల్తానా, కార్యదర్శి సుభద్ర, భాగ్యలక్ష్మి, అంజమ్మ, సరోజ, హుస్సేనమ్మ, శైలజ, ఇందిర, సదాలక్ష్మి, హసీనా, చంద్రమ్మ, పర్వీన్, తదితరులు ఉన్నారు.

**లింగాల, మేజర్ న్యూస్:** ఆశ కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని ఆశ వర్కర్ల సంఘం మండల అధ్యక్షురాలు హరిత, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం ఆశ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్లు చేస్తూ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ పాండు నాయక్ కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటి వరకు ఆశా కార్యకర్తల సమస్యలను పట్టించుకోవడం లేదని అన్నారు.ఏ పనికైన నిర్ణీత జీతాలు ఉంటాయని, సమయ నిబద్ధత ఏ మాత్రం లేకుండా అధిక పని భారం మోస్తూ, చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొన్నారు. గ్రామంలో ప్రతి ఇంట్లో వ్యాధులపై అవగాహన కల్పిస్తామని, చివరికి తమకు కనీసం హెల్త్ కార్డులు లేవన్నారు. ఉద్యోగ భద్రత లేని తమను ఉద్యోగులుగా గుర్తించి తమ కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు . లేఫ్రాసి సర్వే ప్రతి సంవత్సరం ప్రభుత్వం  చేయిస్తా ఉందన్నారు.లేఫ్రాసీ సర్వేకు సంబంధించిన డబ్బులు గత నాలుగేళ్ల నుంచి పెండింగ్లో ఉన్నాయని వెంటనే వారి అకౌంట్లో జమ చేస్తే లెప్రాసి సర్వే చేస్తారని లేకుంటే చేయబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి, ఇందిరమ్మ, కెవిపిఎస్ నాయకులు, వాడాల మధు తదితరులు ఉన్నారు.

**ఆశా వర్కర్లకు సమాన వేతనం చెల్లించాలి**
**– తాసిల్దార్ మల్లారెడ్డి కు వినతి పత్రం అందజేత**

నర్వ మేజర్ న్యూస్: ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం రోజు నర్వ తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టి, తహసిల్దార్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు మండల అధ్యక్షురాలు పద్మా, కార్యదర్శి మనెమ్మ లు మాట్లాడుతూ, ఆశా వర్కర్లు గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణులకు బాలింతలకు పిల్లలకు అనేక సేవలందిస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుటలో కీలక పాత్ర పోషిస్తున్న, ఆశ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఆశా వర్కులతో వెట్టి చాకిరీ చేయించుకుంటున్నరని, ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఐఏఎస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కమిటీ వేస్తామని చెప్పి , ఆశల సమస్యలు పరిశీలించి ప్రభుత్వానికి తగిన ప్రతిపాదనలు పంపే విధంగా చర్యలు తీసుకుంటామని, ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది. కాంగ్రెస్ అధికారం లోకి రాకముందు మేం అధికారంలోకొస్తే ఆశల సమస్యలు పరిష్కరించి పిక్సి వేతనం 18 వేల రూపాయలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈరోజు హామీ హామిగానే మిగిలిపోయిందనీ వెంటనే ఈ అసెంబ్లీ సమావేశంలో ఆశలకు కనీస వేతనాలు పెంచాలని పిక్స్ వేతనం 18000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, ఆశలకు హెల్త్ ఇన్సూరెన్స్ 50 లక్షలు కల్పించాలి, రిటైర్మెంట్ బెనిఫిట్  రూ!! 5 లక్షలు చెల్లించాలి. ఇస్తున్న పరిదోషకాల్లో సగం పెన్షన్ నిర్ణయించాలనీ తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ మల్లా రెడ్డి కీ అందజేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి నాయకురాలు మనెమ్మ ప్రమీల, తిరుపతమ్మ, పార్వతమ్మ అన్ని సెంటర్ల ఆశాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**ఆశ వర్కర్లసమస్యలను పరిష్కరించాలి**
**రైతు సంఘంరాష్ట్ర కమిటీ సభ్యులు గోపాస్ లక్ష్మణ్**

**తెలకపల్లి మేజర్ న్యూస్ :** ప్రభుత్వంఎన్నికల ముందుఆశ వర్కర్లకుఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలనిరైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాసులక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారంతెలకపల్లి తాసిల్దార్ కార్యాలయం ముందుధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎన్నికల ముందుఆశాల సమస్యల పరిష్కరిస్తామని హామీ ఇచ్చి15 ఏళ్లు అవుతున్నఇప్పటివరకు వారి గురించి ఆలోచించకుండా నిర్లక్ష్యం వహిస్తుందనిఈ అసెంబ్లీసమావేశ సందర్భంగావారికి ఇచ్చిన హామీలుకనీస వేతనం 18000 రూపాయలు ఉద్యోగ భద్రతరిటైర్మెంట్ బెనిఫిట్లులెప్రసీ పెండింగ్ డబ్బులుచెల్లించాలని కోరారు .లేని పక్షంలో ఈ నెల 19వ తేదీనకలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలోఆశ మండల నాయకులు పుష్ప స్వప్న కురువమ్మ లక్ష్మమ్మ , పాల్గొన్నారు.

**అచ్చంపేట మేజర్ న్యూస్:** అచ్చంపేట పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం తమ సమస్యలను పరిష్కరించాలంటూ ఆశా వర్కర్లు స్థానిక తాసిల్దార్ కార్యాలయం ధర్నా చేపట్టారు. తమ సమస్యలను పరిష్కరించాలంటూ తాసతాసిల్దార్ కి వినతి పత్రం సమర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్లకు పనికి తగ్గ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు  ఈ సందర్భంగా వర్కర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రజిత మరియు సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు రాములు, మరియు మండల కమిటీ సభ్యులు ఎండి సయ్యద్, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

**గోపాలపేట మేజర్ న్యూస్ :** ఆశా కార్యకర్తల సమస్యల సాధనకై మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు సోమవారం నిరసన వ్యక్తం చేశారు 18 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ తిలక్ రెడ్డికి అందజేశారు ఈ కార్యక్రమంలో మండల ఆశా కార్యకర్తలు ఉన్నారు

























**మగనూర్ మేజర్ న్యూస్ :** ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు మాట్లాడుతూ ఆశా వర్కర్లు గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణులకు బాలింతలకు పిల్లలకు అనేక సేవలందిస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుటలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న ఆశా వర్కులతో ఎట్టి చాకిరీ చేయించుకుంటున్నది. ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఐఏఎస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కమిటీ వేస్తామని వేసిన ఆశల సమస్యలు పరిశీలించి ప్రభుత్వానికి తగిన ప్రతిపాదనలు పంపే విధంగా చర్యలు తీసుకుంటామని ఆనాడు హామీ ఇచ్చింది. కాంగ్రెస్ అధికారం లోకి రాకముందు మేం అధికారంలోకొస్తే ఆశల సమస్యలు పరిష్కరించి పిక్సి వేతనం 18 వేల రూపాయలు చెల్లిస్తామని హామీ  ఇచ్చారు. ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలోనే ఆశలకు కనీస వేతనాలు పెంచాలని పిక్స్ వేతనం 18000 ఇవ్వాలని, ఆశలకు హెల్త్ ఇన్సూరెన్స్ 50 లక్షలు కల్పించాలి, రిటైర్మెంట్ బెనిఫిట్  రూ!! 5 లక్షలు చెల్లించాలి. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని మాట్లాడడం జరిగింది. పిహెచ్సి  పరిధిలో ఆశల లెప్రసి 2022 నుండి 2025 పెండింగ్ బిల్లులు చెల్లించాలి. తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గౌరమ్మ పారిజాత అనంతమ్మ పద్మ సుగుణ అనురాధ సావిత్రమ్మ  ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

**ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలు అమలు చేసేంతవరకు పోరాటం సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు పేరు నరసింహ**

ధరూర్ మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో ప్రభుత్వము ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీల అమలుకు చర్యలు చేపట్టాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ అన్నారు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఫిబ్రవరి 9న జూలై 30న డిసెంబర్ 10న ఆరోగ్యశాఖ కమిషనర్ ఆఫీస్ ముందు ఆశాలు ధర్నా చేసిన సందర్భంగా నాటి కమిషనర్ ఆశా వర్కర్లకు 50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని, మట్టి ఖర్చుల కింద 50 వేలు ఇస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు ఇస్తామని, టార్గెట్స్ రద్దు చేస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారని అన్నారు కానీ ఇచ్చిన హామీల నేటి వరకు అమలు చేయలేదని అన్నారు సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చినప్పటినుండి నేటి వరకు  దశల వారీగా అధికార యంత్రాంగం ఎమ్మెల్యేలకు మంత్రులకు విజ్ఞప్తులు చేసిన ఆశ వర్కర్ల గోడు పట్టించుకోలేదని అన్నారు గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు విశేష సేవలు అందిస్తున్న  ఆశా వర్కర్ల కు కనీసం ఆదివారం పండుగల సందర్భంగా సెలవులు కూడా ఇవ్వడం లేదని అన్నారు కావున ప్రభుత్వం ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలోనే  ఆశా వర్కర్లకు ఫిక్స్డ వేతనం 18 వేల నిర్ణయించి ఇచ్చిన ఇతర  హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ధరూర్ ఎమ్మార్వో కు అందజేశారు సమస్యల పరిష్కారం కోసం బుధవారం నాడు జరిగే చలో కలెక్టరేట్ కార్యక్రమానికి ఆశా  వర్కర్లు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో సుజాత లక్ష్మి పుష్ప నరసమ్మ పారిజాతం సుజాత సీఐటీయూ నాయకులు మోష తదితరులు పాల్గొన్నారు.

**ఆశా వర్కర్లకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి**

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్**

**మక్తల్ మేజర్ న్యూస్** ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పట్టణ కేంద్రంలోని  తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని. ఆశా వర్కర్లు గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణులకు బాలింతలకు పిల్లలకు అనేక సేవలందిస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుటలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న ఆశా వర్కులతో ఈ ప్రభుత్వం ఎట్టి చాకిరీ చేయించుకుంటున్నది. ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఐఏఎస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కమిటీ వేస్తామని ఆశల సమస్యలు పరిశీలించి ప్రభుత్వానికి తగిన ప్రతిపాదనలు పంపే విధంగా చర్యలు తీసుకుంటామని ఆనాడు కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు మేం అధికారంలోకొస్తే ఆశల సమస్యలు పరిష్కరించి పిక్సి వేతనం 18 వేల రూపాయలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు.అని ఈరోజు హామీ గానే మిగిలిపోయింది.అని ఈ అసెంబ్లీ సమావేశంలోనే ఆశలకు కనీస వేతనాలు పెంచాలని పిక్స్ వేతనం 18000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, ఆశలకు హెల్త్ ఇన్సూరెన్స్ 50 లక్షలు కల్పించాలి, రిటైర్మెంట్ బెనిఫిట్  రూ!! 5 లక్షలు చెల్లించాలి. అని ఇస్తున్న పరిదోషకాల్లో సగం పెన్షన్ నిర్ణయించాలి. కర్ని పి హెచ్ సి  పరిధిలో ఆశల లెప్రసి 2022 నుండి 2025 పెండింగ్ బిల్లులు చెల్లించాలి. తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ కు అందజేశారు ఈ కార్యక్రమంలో పి హెచ్ సి నాయకురాలు గోవిందమ్మ, అమీనా బేగం, యశోద, ఇందిరా, అనిత, పార్వతమ్మ, వెంకట్ లక్ష్మి, వెంకటమ్మ, సుజాత, పద్మ, లక్ష్మి, రసీదా బేగం తదితరులు పాల్గొన్నారు

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ఆశాలకు కనీస వేతనం 18000 నిర్ణయించి అమలు చేయాలని ఐ సిఐటియు  జిల్లా కార్యదర్శి బాల్ రామ్, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాలమణి డిమాండ్ చేశారు . సోమవారం రోజు నాన్ పేట మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ధర్నాలో వారు మాట్లాడుతూ వారితోషకం పేరుతో ఆశలను వెట్టిచాకిరికి గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు అసెంబ్లీ సమావేశాల్లోనే ఆశా కార్యకర్తలకు కనీస వేతనం 18 నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశయాలకు ఏఎన్ఎం పోస్టుల్లో ఇవ్వాలన్నారు, ప్రతి ఆదివారం పండగ సెలవులను అమలు చేయాలన్నారు. ఎంతో పని ఒత్తిడితో పని చేస్తున్న ఆశయాలకు కనీస వేతనం అమలు చేయకపోవడం దారుణమని విమర్శించారు పారితో ర్తోషికంతో సంబంధంలేని అనేక పనులు ఆశలకు అప్పజెపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు ఇంతకుముందు అర్బన్ హెల్త్ సెంటర్ నుంచి ఎమ్మార్వో ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీ ర్యాలీగా వచ్చారు వివిధ డిమాండ్లతో కూడుకున్న వినతి పత్రం ఉప తాసిల్దార్ రామకృష్ణ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ నాయకులు రాధిక నర్మద, నాగమణి, లక్ష్మి, అనురాధ తదితరుల తో పాటు  ఆశలు పాల్గొన్నారు

**ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలంటూ  తాసిల్దార్ కృష్ణయ కు వినతి పత్రం. అందజేత్త**

**దేవరకద్ర మేజర్ న్యూస్** .ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలంటూ వారి డిమాండ్లను వెంటనే నెరవేర్చాలంటూ పని ఒత్తిడి భారాన్ని తగ్గించాలంటూ. నేటి నుండి రాష్ట్రవ్యాప్తంగా కొనసాగినటువంటి ధర్నాలకు మద్దతుగా ఇవ్వాలని కోరుతూ నేడు మండల తహసిల్దార్ కృష్ణయ్య గారికి ఆశ వర్కర్లు అందరు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు మరియు వైద్యాధికారులకు కూడా ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు..ఈ కార్యక్రమంలో మండల ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు..

## ఇసుక రీచ్‌లను పరిశీలించిన మైనింగ్ ఏడి సంజీవ్ కుమార్



**మాగనూరు మేజర్ న్యూస్ :** మండలంలోని వర్కూర్ గ్రామ శివారులోని ప్రభుత్వ అనుమతులతో నడిచే ఇసుక రీచులను సోమవారం నారాయణపేట జిల్లా మైనింగ్ ఇంచార్జ్ ఏ డి సంజీవ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా మైనింగ్ ఇంచార్జ్ ఏ డి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ మాగనూరు పెద్ద వాగు నుంచి అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతుందని దినపత్రికలో రావడం వల్ల ఈ యొక్క ఇసుక రీచులను సందర్శించడం జరిగింది అన్నారు. అక్రమ ఇసుక రవాణా చేస్తే చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవలసి వస్తుందన్నారు. ప్రభుత్వం ఇంటి నిర్మాణాల కోసం ఆన్లైన్ ద్వారా ఇసుకను మీ సేవలో బుక్ చేసుకుంటే నేరుగా ఇసుక బుక్ చేసుకున్న యజమాని ఇంటి వరకు ఇసుక వాహనాల ద్వారా చేరుతుందన్నారు. అక్రమ ఇసుక రవాణా జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసే ప్రయత్నం చేస్తామని వారు తెలిపారు.. వీరి వెంట తాసిల్దార్ సురేష్ కుమార్, ఆర్ ఐ శ్రీశైలం, బాలరాజు, వీఆర్ఏలు తదితరులు.

## ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేసే సీఎం శ్రీ మోడల్ కేంద్రాలను రద్దు చేయాలి -జి వెంకటరామిరెడ్డి సిఐటియు జిల్లా అధ్యక్షులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ఐసిడిఎస్ లో నిర్వీరం చేసే పి ఎం శ్రీ మోడల్ అంగన్వాడి కేంద్రాలను తోపాటు నూతన విద్యా విధానాన్ని కేంద్ర ప్రభుత్వం వెంట ఉపసంహరించుకోవాలని జిల్లా కార్యదర్శి వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు సోమవారం రోజు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ పార్కు దగ్గర జరిగిన మహాధర్నలో ఆయన పాల్గొని మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు కనీస వేతనం 18 వేల రూపాయలు అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాటివిటీని చేయాలని గుజరాత్ హైకోర్టు తీర్పును అనుసరించి అంగనవాడిలను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు బడుగు బలహీన వర్గాలకు సేవలు అందిస్తున్న ఎసిడిఎస్ను నిర్వీరం చేసే కుట్రను పన్నుతున్నదని విమర్శించారు సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్రాం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు పుష్ప తదితరులు పాల్గొన్నారు

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు : ఓయూ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాసీం




**లింగాల, మేజర్‌న్యూస్:** విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని, విద్యార్థులు చక్కని క్రమశిక్షణ అలవర్చుకొని ప్రణాళిక బద్ధంగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాసిం అన్నారు. మండల పరిధిలోని అంబటిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం రాత్రి నిర్వహించిన తొలిసారి నిర్వహించిన వార్షికోత్సవానికి అంబటిపల్లి వాసి ప్రొఫెసర్ కాసిం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డు, ఆటంకం కాదని అన్నారు. అందుకు నిదర్శనం తానేనని అంబటిపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబంలో పుట్టిన తాను చిన్నతనంలో పశువులను కాపరిగా ఉండేవాడినని కుటుంబ సభ్యుల, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష ద్వారా లింగాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చేరి అంచలంచెలుగా చదివి ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ స్థాయికి ఎదిగానని తన అనుభవాలను పంచుకున్నారు. పట్టుదలతో చదివి ఆదర్శనంగా నిలవాలన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్, ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి రాణి, ఎస్సై నాగరాజు, సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ రవిశంకర్, మాజీ వైస్ ఎంపీపీ నారాయణ గౌడ్, ఉమామహేశ్వర దేవస్థాన డైరెక్టర్ జనార్ధన్, సాయి రెడ్డి, లక్ష్మణ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు ప్రతిభతో ఏ లక్ష్యమైనా సాధించవచ్చు - డిఇఓ రమేష్ కుమార్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** బాలికలు తమ ప్రతిభను పట్టుదల, నిరంతర శ్రమ, దృఢసంకల్పం పెంపొందించుకుంటే, జీవితంలో ఏ లక్ష్యమైనా సాధించగలరని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు. సోమవారం తిమ్మాజీపేట మండల కేంద్రంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలకు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఇఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ. బాలిక విద్యను. బలోపేతం చేయడమే కేజీబీవీల లక్ష్యం అని, అందుకు అనుగుణంగానే జిల్లా కేజీబీవీల్లో చదువుతున్న బాలికలు ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని, మరింత ప్రతిభను చాటేలా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో అవసరమని అన్నారు. కస్తూరిబా పాఠశాలలో బాలిక విద్యాభివృద్ధికి పాఠశాలలుగా అభివృద్ధి చెందుతున్నట్లు డిఇఓ తెలిపారు. ప్రతి సంవత్సరం 100 శాతం ఫలితాలను సాధిస్తున్న ఈ కేజిబివి, ఈ ఏడాది కూడా అదే విజయాన్ని కొనసాగించాలని డిఇఓ ఆకాంక్షించారు. డిఇఓ తమ విద్యాభ్యాసం, సాధన అనుభవాలను విద్యార్థులతో పంచుకుంటూ, “కలలు కనే ప్రతి ఒక్కరూ వాటిని నిజం చేసుకునే ధైర్యం, పట్టుదల కలిగి ఉండాలన్నారు.మీరు ఎక్కడి నుండి వచ్చారో కాదు, మీ లక్ష్యం ఎంత గొప్పదో, దాని కోసం ఎంత కృషి చేస్తున్నారో అదే నిజమైన విజయాన్ని నిర్దేశిస్తుందని అన్నారు. బాలికలు చదువులో మాత్రమే కాకుండా, క్రీడలు, శారీరక విద్య, మౌలిక నైపుణ్యాల్లో కూడా అభివృద్ధి సాధించాలని డిఇఓఈ సందర్భంగా సూచించారు. ఇప్పటి తరం విద్యార్థులు ఫలితాల్లో తక్కువ మార్కులు వచ్చాయని, 10వ తరగతి, 12వ తరగతిలో విఫలమయ్యారని నిరాశకు లోనవ్వడం, మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ఓటమిని స్వీకరించి, దాన్ని సవాల్‌గా తీసుకొని కృషి చేస్తే విజయాన్ని సాధించవచ్చని అన్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో ప్రతి ఒక్కరూ కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలని, ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి తాజా సాంకేతికతలను నేర్చుకోవడం ద్వారా విద్యలో మరింత ఉత్తమంగా రాణించవచ్చని సూచించారు.తల్లిదండ్రులు బాలికల ప్రతిభను గుర్తించి, వారి అభివృద్ధికి అండగా నిలవాలని డిఇఓ సూచించారు. సరైన ప్రోత్సాహం అందించడంతో విద్యార్థినిల సమగ్రంగా ఎదిగి విజయాన్ని సాధించగలరని తెలిపారు. అనంతరం వివిధ క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ చూపించిన బాలికలకు మెమెంటో అందజేశారు. పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థినిలకు పెన్నులు, ప్యాడ్లును డీఈవో అందజేశారు. పదో తరగతి పరీక్షలను మంచిగా రాసి పాఠశాలకు పేరు తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా కస్తూరిబా బాలిక విద్యాలయ విద్యార్థినిల సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలిక విద్యాభివృద్ధి అధికారిని శోభారాణి, టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు, మండల విద్యాధికారి సత్యనారాయణ శెట్టి, కేజీబీవీ ప్రత్యేక అధికారిని సుజాత, కేజీబీవీ ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలి : ఎస్పీ



**గద్వాల మేజర్ న్యూస్:** ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ తెలిపారు. నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 10 ఫిర్యాదులు డి.ఎస్పివై మోగిలయ్య, ఆయా సర్కిల్ అధికారుల సమక్షంలో స్వీకరించి అధికారులకు తగు సూచనలు ఇవ్వడం తో పాటు ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఎంఈఓ రవీంద్రబాబు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోనిపార్చర్ల గ్రామ ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన ఎంఈఓ రవీంద్రబాబు ఎఫ్ఏ4 పరీక్షలు నిర్వహించి మార్కులను ఆన్లైన్ చేయాలని ఉపాధ్యాయులకు సూచించడం అయినది మరియు ఎస్ఏ 2 పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధం చేయాలని సూచించడం అయినది. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి శుభ్రంగా నాణ్యతగా చేయాలని వంట వారికి ఆదేశించడం అయినది. మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో పాల్గొని పదవ తరగతి విద్యార్థులంతా బాగా చదివి పరీక్షలు బాగా రాయాలని భయపడకుండా, ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా పరీక్షలకు ప్రిపేర్ కావాలని, ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకుంటూ సమయాన్ని వృధా చేయకుండా అన్ని పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సాధించి 100% ఉత్తీర్ణులు కావాలని విద్యార్థులకు సూచించడం జరిగింది. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం ప్రతాపరెడ్డి పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు ఎల్ఈడి టీవీ వితరణ



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్,** మండల కేంద్రంలోని మండల పరిషత్ బాలికల ప్రాథమిక పాఠశాల కు మండల కేంద్రానికి చెందిన రెడ్డి బీడీ యజమాని, వ్యాపారవేత్త సల్గుటి విష్ణువర్ధన్ రెడ్డి రెండు లక్షల విలువతో కూడిన ఎల్ఈడి టీవీని మండల విద్యాధికారి మురళి కృష్ణకు అందజేశారు. అనంతరం ఈ సందర్భంగా ఎంఈఓ మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు.ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దే బాధ్యత ప్రభుత్వ ఉపాధ్యాయులపై ఉందని ధాత విష్ణువర్ధన్ రెడ్డి ఎంఈఓ కు సూచించారు.అనంతరం ఎల్ఈడి టీవీ ని ప్రారంభించారు.దాతను ఎంఈఓ, మండల విద్యా అభివృద్ధి కమిటీ శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాభివృద్ధి కమిటీ కన్వీనర్ సల్గుటి సుధాకర్ రెడ్డి, సభ్యులు వజీర్ బాబు ,బత్తుల బాలరాజ్, బాలేష్ గుప్తా, మాజీ కో ఆప్షన్ సభ్యులు మహమూద్, ప్రతాప్, ఖాజమైనుద్దీన్ ,కురువ శంకరయ్య, కాంత రెడ్డి, రిజ్వాన్ ,సలావుద్దీన్, అహ్మద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
నారాయణపేట జిల్లా : ఊట్కూర్, మద్దూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757